ప్రజాశక్తి

బుధవారం 5 ఫిబ్రవరి 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

ప్రైవేటు కంపెనీల సిండికేట్

- గిట్టుబాటు ధరల్లేక విలవిలలాడుతున్న బర్లీ పొగాకు రైతులు
- ప్రభుత్వమే బాధ్యత తీసుకొని కొనుగోలు చేయించాలి..
- రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-పంగులూరు

క్వింటా పొగాకు రూ.15 వేల నుండి రూ.20 వేల వరకు కొంటామని బర్లీ పొగాకు రైతులను ఊరించి, నమ్మించిన ప్రైవేట్ కంపెనీలు చివరకు మొత్తం సిండికేట్ అయ్యి, ధరలు తగ్గించి బర్లీ పొగాకు సంక్షోభానికి తెర తీశాయని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కష్ణయ్య విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బాధ్యత తీసుకొని ప్రైవేట్ కంపెనీల ద్వారా బర్లీ పొగాకు కేంద్రాలు ప్రారంభించి.. కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం పంగులూరులోని విలేకరుల సమావేశం లో కృష్ణయ్య మాట్లాడారు. కంపెనీల ▶ 2లో

టిడిపిలో విభేదాలు బట్టబయలు

- చీరాలలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు విషయంలో బయటపడ్డ గొడవలు
- 'విగ్రహ' రాజకీయంలో బాపట్ల ఎంపీ ప్రమేయం ఉందన్న టిడిపి నేతలు
- ఎమ్మెల్యే కొండయ్య, ఎంపీ కృష్ణప్రసాద్ మధ్య ముదురుతున్న వివాదం



కలెక్టర్ వెంకటమురళికి ఫిర్యాదు చేస్తున్న టిడిపి మద్దతుదారులైన కౌన్సిలర్లు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాలలో మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి. రామారావు విగ్రహ శంకుస్థాపన సాక్షిగా చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య, బాపట్ల ఎంపీ టి.కృష్ణప్రసాద్ మధ్య ఉన్న అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. గత ఎన్నికల సమయంలో టిడిపిలో చేరిన మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, చీరాల మున్సిపల్ ఇన్‌ఛార్జీ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, స్థానిక వైసిపి కౌన్సిలర్ల నేతృత్వంలో బుధవారం రాత్రి పట్టణ ఒకటో పోలీస్‌స్టేషన్ సమీపంలో రోడ్డు డివైడర్ల మధ్యలో ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమెల్యే కొండయ్యను గానీ, టిడిపి నేతలను గానీ ఈ శంకుస్థాపనకు పిలవలేదని చెబుతున్నారు. ఇలా వైసిపి కౌన్సిలర్లతో ఎన్‌టిఆర్ విగ్రహ శంకుస్థాపన చేయడాన్ని తప్పుపట్టిన టిడిపి నేతలు గురువారం సదరు స్థలంలో పసుపునీళ్లు చల్లి శుద్ధి కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను మాట్లాడుతూ చీరాలలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు రాజ కీయం వెనుక బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్ ఉన్నారని ఆరోపించారు. ఎంపీ చీరాల రాజకీయాల్లో జోక్యం చేసుకుంటూ ఎమ్మెల్యే కొండయ్యను ఇరుకునపెట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు తాము భావిస్తున్నామన్నారు. కానీ అప్పటివరకు మాజీ మంత్రి పాలేటి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగిందని అందరూ భావించారు. అయితే విగ్రహం ఏర్పాటు వెనుక లోతైన రాజకీయ అంశాలు ఉన్నాయని స్థానిక టిడిపి నేతల బహిరంగ వాఖ్యల ద్వారా వెల్లడయినట్లయింది.

ఇటీవల జరిగిన బాపట్లలో జరిగిన జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం రోజు నాటికి చీరాల, బాపట్ల ఎమ్మెల్యేలు, ఎంపీ మధ్య విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఆ రోజు సమావేశానికి హాజరయిన మంత్రులు సమస్యలు ఉంటే పరిష్కరించుకొని విభేధాలు లేకుండా ముందుకు సాగాలని చెప్పినట్లు తెలిసింది. అయితే మంగళవారం నాడు ▶ 2లో



మాట్లాడుతున్న నాయకులు

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా

నేడు నిరసన

8లో

'అధికారం' అండతో

టిడిపి నాయకుడి దౌర్జన్యం

4లో



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ముందస్తు పరీక్షలతో కేన్సర్‌పై విజయం

8లో

నకిలీ పత్రాలు సృష్టించి..

చంద్రబాబు స్థలం కాజేసి..

- కేసులో 8 మంది అరెస్టు
- డీఎస్పీ వెల్లడి



మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజనేయులు

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరు మీద బాపట్ల పట్టణం, శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఉన్న తొమ్మిదిన్నర సెంట్లు భూమిని ఫోర్జరీ సంతకాలతో తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి భూమిని కొట్టేసిన కేసులో ఎనిమిది మంది నిందితులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బాపట్ల డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ జి.రామాంజనేయులు వెల్లడించారు. బాపట్ల పట్టణంలో శ్రీనివాసనగర్ కాలనీలో సర్వే నెంబరు 969/1 గల సుమారు 9.5 సెంట్ల భూమిని బాపట్లకు చెందిన మువ్వా సుబ్బారావు ఆయన కుమారుడు హరీష్ తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానంతో వాళ్ల పూర్వీకులకు చెందిన భూమిని తెలుగుదేశం పార్టీ భవన నిర్మాణం కోసం విరాళంగా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరు మీద సర్వే నెంబరు 2911/2000 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు.

2011లో ఈ భూమిని ఫోర్జరీ సంతకాలతో బాపట్ల పట్టణ వెంగల్ విహార్‌కు చెందిన మార్పు నిర్మలాదేవికి ఈ స్థలం రిజిస్ట్రేషన్ చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించారు. నిర్మలా దేవి ఆమె కుమారుడు మార్పు సతీష్‌కు రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ విషయంపై అప్పటి ఎమ్మార్వో వైఎస్ వికెజిఎస్-ఎల్.సత్యనారాయణరావు బాపట్ల పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు ▶ 2లో



రథోత్సవంలో పాల్గొన్న సబ్‌కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే



నేత్రపర్వంగా రథసప్తమి వేడుకలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

8లో



రథోత్సవానికి హాజరైన భక్త జనం

టిడిపిలో విభేదాలు బట్టబయలు..

(మొదటిపేజీ తరువాయి)

టిడిపి చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శీను చేసిన ఆరోపణల నేపథ్యంలో ఎమ్మెల్యే, ఎంపి మధ్య విభేదాలు ఉన్నట్లు బహిరంగంగా వెల్లడయింది. చీరాల, బాపట్ల నియోజకవర్గాల్లో అక్రమ ఇసుక తరలింపుల వ్యవహారంలో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎంపి అనుచరుల మధ్య తలెత్తిన విభేదాలు ప్రజాప్రతినిధుల మధ్య దూరం పెరగడానికి ఒక కారణంగా వెల్లడవుతోంది. చీరాల రూరల్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఇసుకతవ్వకాలకు ఉపయోగిస్తున్న జెసిబిని తగల బెట్టిన ఘటనలు కూడా ఉన్నాయి.

రెండు ఎన్‌టిఆర్ విగ్రహాల ఏర్పాటుకు ఆమోదం

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అప్పట్లో చీరాల పట్టణానికి మంచినీటి చెరువు, రైల్వే ఓవరు బ్రిడ్జి, మోటుపల్లి ఎత్తిపోతల పథకం, దండుబాట తదితర ప్రధాన అభివృద్ధి పనులను మంజూరు చేయించినందుకు కృతజ్ఞతగా ఆయన విగ్రహాన్ని గడియార స్తంభం సెంటర్‌లో ఉన్న వెంకటసాయి మెడికల్స్ ఎదురుగా డివైడర్‌లో ఏర్పాటు చేసేందుకు అనుమతి కోరుతూ మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు కౌన్సిల్‌కు దరఖాస్తు చేశారు. ఆ తరువాత టిడిపికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు 14 మంది కూడా ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహాన్ని స్థానిక దుగ్గిరాల గోపాల కష్టయ్య పార్కు ఉత్తరం వైపు వున్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసేందుకు అనుమతి కోరుతూ కౌన్సిల్‌కు దరఖాస్తు చేశారు. వాయిదాల అనంతరం ఫిబ్రవరి 1న జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఈ రెండు అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. సమావేశం లో ఈ రెండు అంశాలను ఆమోదించిన రోజున కౌన్సిల్‌లో ఎవరూ అభ్యంతరం పెట్టలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.యమ్.యస్. నెం.18 ట్రాన్స్‌పోర్ట్స్, రహదారుల మరియు భవనముల (రోడ్స్-1) డిపార్టుమెంటు 2013 ఫిబ్రవరి 18న సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పబ్లిక్ రోడ్స్, పేవ్‌మెంట్స్, సైడ్ వేప్స్,ఇతర బహిరంగా ప్రదేశాలలో ఎటువంటి విగ్రహాలు ఏర్పాటు చేయరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కానీ ఇప్పటివరకు ఎవరూ కూడా ఈ ఉత్తర్వులను పట్టించుకోలేదు. కౌన్సిల్ ఆమోదించడం, రోడ్డు మధ్యలో విగ్రహాలు పెట్టడం మామూలయిపోయింది. ఇలా చీరాల పట్టణంలోని మార్కెట్ రోడ్డు మధ్యలో వరుసగా విగ్రహాలు వెలిశాయి.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్లు

పట్టణంలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేకుండానే డాక్టర్ పాలేటి శంకుస్థాపన చేశారని కౌన్సిలర్లు గురువారం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని కలిసి ఫిర్యాదు చేశారు. చీరాల మున్సిపల్ కౌన్సిల్‌లో కౌన్సిలర్లు ఆమోదించిన అంశంపై పాలేటి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని చెప్పారు. విగ్రహాల ఏర్పాటు విషయంలో కౌన్సిల్ సమావేశంలో ఆమోదించిన అనంతరం అధికారులు విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీ లించి జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకోవాలని మాత్రమే ఉంది. దీనిని కౌన్సిలర్లు ఆమోదిం చారు. అయితే మాజీ మంత్రి పాలేటి రామా రావు తనకు విగ్రహం నిర్మాణానికి అనుమతి వచ్చిందంటూ ప్రచారం చేస్తూ వైసిపి నాయకులతో శంకుస్థాపన చేయించారని, ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రైవేటు కంపెనీల సిండికేట్

(మొదటిపేజీ తరువాయి)

మాటలు నమ్మిన రైతులు ఇతర పంటలను వదిలేసి పొగాకు పంట అధికంగా సాగు చేశారని, రైతులు భారీగా నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. బర్లీ పొగాకు రైతులు ఎకరాకు లక్షా 20 వేల నుండి లక్ష యాభై వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని, అయితే కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉందని చెప్పారు. బాపట్ల జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం ఈ సంవత్సరం 62,735 ఎకరాల్లో రైతులు పొగాకు సాగు చేయగా, అనధికారికంగా మరో 40 వేల ఎకరాల్లో పొగాకు పంటను సాగు చేసినట్లు తెలుస్తోందని, మొత్తం లక్ష ఎకరాల్లో ఈ సంవత్సరం రైతుల పొగాకు పంట వేశారని చెప్పారు. అధికారులు చెప్పే ఈ క్రాప్ చేసిన లెక్క ప్రకారం 56,462 ఎకరాల్లో బర్లీ పొగాకు వేశారని, 6200 ఎకరాల్లో బేరన్ పొగాకు వేశారని చెప్పారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పొగాకు సాగు బాగా పెరిగిందన్నారు. సాగు పెరగడంతో పాటు పంట పెట్టుబడి ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కౌలు రైతులే 90 శాతం ఈ పంట సాగు చేశారని చెప్పారు. అనేక మంది లక్షలాది రూపాయలు ప్రైవేట్ ఫైనాన్స్‌ల దగ్గర అప్పులు తీసుకొని సాగు చేశారని అన్నారు. అయితే పొగాకు పంట సంక్షోభంలోకి వెళ్లబోతుందని, ఈ సంక్షోభం రాకముందే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కాపాడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్వామినాథన్ సిఫార్సులు మేరకు 'సి 2 ప్లస్ 50 శాతం' పద్ధతిని అమలు చేయాలని, ఈ పద్ధతిని కేరళ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. చైనాలో ప్రతి ఏటా జూలై 31 నాటికి ప్రభుత్వం అన్ని పంటలకూ మద్దతు ధరలు ప్రకటిస్తుందని, ఆ ధరల ప్రకారం ప్రభుత్వమే పట్టలను కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతుసంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ గత సంవత్సరం పొగాకు మార్కెట్ బాగా ఉండటం వల్ల రైతులు ఈ సంవత్సరం మిగతా పంటలను వదిలేసి పొగాకు సాగు చేశారని చెప్పారు. ఈ సంవత్సరం కౌలు రేటు పెరిగిపోయిందని, మిగతా ఖర్చులు కూడా పెరిగిపోయాయని అన్నారు. కంపెనీలు నాలుగు సిండికేట్ అయ్యి రైతులను ముంచే ప్రయత్నంలో ఉన్నాయని, కంపెనీలపై ప్రభుత్వమే అజమాయిషీ చేసి కొనుగోలు చేయించాలని కోరారు. కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాయని వినోద్ బాబు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా మిర్చి పంటలో నష్టాలు రావడంతో రైతులు పొగాకు సాగు వైపు మళ్లారని, ఈ సంవత్సరం ఖర్చులు పెరగటంతో పాటు దిగుబడులు కూడా బాగా తగ్గుతున్నాయని అన్నారు. ఎకరాకు 7, 8 క్వింటాలకు మించి పొగాకు దిగుబడి రావటం లేదని చెప్పారు. సాగుబడి పెరగడంతో ప్రైవేట్ కంపెనీలు నాణ్యత పేరుతో కొంత సరుకును వెనక్కి పంపుతున్నారని అన్నారు. పొగాకు రైతుకు దగ్గర గిట్టుబాటు ధర కల్పించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పొగాకు రైతులతో ఉద్యమాన్ని నిర్వహిస్తామని వినోద్‌బాబు హెచ్చరించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని, గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల ఈ క్రాప్ చేయించుకోవటానికి గానీ, నష్టపరిహారం తీసుకోవడానికి గానీ అవకాశం లేకుండా పోతుందని చెప్పారు. కౌలు రైతులు అన్ని విధాలా నష్టపోతున్నార అన్నారు. ఈ ప్రభుత్వంలో కౌలు రైతుకు రక్షణ లేదని, వ్యవసాయాన్ని రైతులను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.ఆదాంసాహెబ్, కౌలు రైతు రాయిని కిరణ్, డాక్టర్ మంచాల రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలు సృష్టించి.. 'చంద్రబాబు' స్థలం కాజేసి..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దీంతో పోలీసులు మార్పు నిర్మలాదేవి, మార్పు సతీష్, వీరికి సహకరించిన మార్పు యోహాన్, సాక్షులుగా ఉన్న జోగి సత్యానందం, గుజ్జర్లపూడి యోసోబు, డాక్యు మెంట్ తయారు చేసిన రైటర్ నందనం నరసింహారావును పోలీసులు అరెస్ట్ చేసి.. రిమాండ్‌కు పంపారు. అయినప్పటికీ నకిలీ దస్తావేజులను అసలు దస్తావేజులుగా చూపిస్తూ.. సుమారు ఏడు అక్రమ రిజిస్ట్రేషన్‌లకు పాల్పడ్డారు. టిడిపి బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు శనివారం నాడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు 8 మంది నిందితులను పోలీసులు గుర్తించి.. అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బాపట్ల పట్టణం వెంగళవిహార్‌కి చెందిన కారుమూరి సత్య వేదం, యాదవపాలెంకు చెందిన బుడ్డి శ్రీనివాసరావు, చీరాల ఉడ్‌నగర్‌కు చెందిన నక్కల శ్రీనివాసులు, నక్కల లలిత, చీరాల మండలం, కావూరువారిపాలెంకు చెందిన కోట శివారెడ్డి, చీరాల మండలం, గవినివారిపాలెంకు చెందిన వుప్పాల కోటేశ్వరరావు, బాపట్ల మండలం, కొత్త వాడరేవుకు చెందిన నక్కల సత్తార్‌రెడ్డి, బాపట్ల పట్టణం, ఉప్పరపాలెంకు చెందిన నందనం నరసింహారావును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో పట్టణ సీఐ ఆర్. రాంబాబు, ఎస్ఐ పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో రథోత్సవ వేడుకల సమయంలో మార్కాపురం పట్టణానికి చెందిన పాపిశెట్టి రమాదేవి మెడలోని మూడు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. దీని విలువ రూ.మూడు లక్షలకు పైగా ఉంటుందని అంచనా. ఈ మేరకు బాధితురాలు మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

మహారాజ శ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No : 221/2024

Between :-

మువ్వల నాగ విశ్వనాథం @ విశ్వనాథం .... వాది

V/s

మువ్వల సుబ్రహ్మణ్యం ..... ప్రతివాది

To

మువ్వల సుబ్రహ్మణ్యం S/o ఆంజనేయులు

DoorNo:12-31,Parchur/PARCHUR DMC /

పై నెంబరు దావాలోని వాది మీపై ప్రోనోటుబాకీ రాబట్టకోను నిమిత్తం దావా దాఖలు చేయగా, మీకు ఎన్నిసార్లు దావా సమన్సు పంపినను జారీ కానందున, శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము, పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం ది. 25-02-2025 నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టు నందు ది.25-02-2025 న ఉదయం గం 10:30 ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని ఎడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియ పరచడమైనది .

వాయిదా :-25-02-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
వాది తరుపు న్యాయవాది
Cell No:-9440638201

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 54/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకి గిద్దలూరు
Rept by It's Manager .. వాది

వర్సెస్

గంగుల లక్ష్మమ్మ వగైరా .. ప్రతివాదులు

టు,

2వ ప్రతివాది

అంకాల నరసమ్మ భర్త కొండయ్య,
గడికోట గ్రామం, గిద్దలూరు మండలం.

3వ ప్రతివాది

పెయ్యల దేవి భర్త కుమార్,
రెడ్డి పల్లె గ్రామం, కలసపాడు మండలం.

పై నెంబరు దావాలోని వాది బ్యాంకి వారు దావా బాకి రాగోరి ప్రతివాదుల పైన దావా దాఖలు చేసి వున్నారు. శ్రీ కోర్టు వారు 2,3 ప్రతివాదులు హాజరగుటకు 20-02-2025వ తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10-30 నిమిషాలకు పైకోర్టు వారి ఎదుట హాజరై మీఆక్షేపణలు తెలుపు కొనవలయును. లేనియెడల మీ పరోక్షముందు దావా తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-02-2025

ఇట్లు
వల్లెల వెంకటరామిరెడ్డి,
వాదితరుపు అడ్వకేటు,
గిద్దలూరు
సెల్ నెం : 9885927205

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 65/2023

దుగ్గా రాజేశ్వర రెడ్డి .. వాది

వర్సెస్

కొండా తిరుపాల్ రెడ్డి .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

కొండా తిరుపాల్ రెడ్డి తండ్రి పాపిరెడ్డి,
హిందూ, ఉద్యోగి, వయస్సు 52 సంవత్సరాలు,
ఓబులరెడ్డి పల్లి గ్రామం, రాచెర్ల మండలం,

ప్రస్తుత చిరునామా

బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ దగ్గర, ఒంగోలు రోడ్డు, పొదిలి పట్టణం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 17-02-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షముందు దావాను విమర్శించి తీర్మా నించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-02-2025

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కం ఎనిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 1744/2024
OS No : 101/2009

Between

బోడపాటి హరిబాబు మరియు ఒకరు
....పిటిషనర్లు/ప్రతివాదులు

వర్సెస్

నూర్ ఖాన్ (డైడ్) మరియు ఇతరులు
.....రెస్పాండెంట్లు

TO

R44) Sk జువజున్నిస భర్త లేట్ ఖాదర్ మొహిద్దీన్
వయస్సు 75 సంవత్సరాలు ముస్లిం

R45) షేక్ సబ్దార్, తండ్రి లేట్ ఖాదర్ మొహిద్దీన్
వయస్సు 55 సంవత్సరాలు ముస్లిం

R46) షేక్ ఆసిఫ్ తండ్రి ఖాదర్ మొహిద్దీన్
వయస్సు 49 సం ముస్లిం

R47) షేక్ గౌహర్ భర్త లేట్ అహ్మదుల్లాఖాన్
వయస్సు 49 ముస్లిం

R48) షేక్ ఇష్రాద్ భర్త షేక్ ఖాలీం
వయసు 51 సంవత్సరాలు ముస్లిం

పై వారి అందరిని నివాసం ఎస్.కె ఖాదర్స్ బిల్డింగ్ ఇస్లాంపేట ఒంగోలు టౌన్ ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో కోర్టు వారు మీకు నోటీసులు పంపినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టువారు మీకు నోటీసులు నిమిత్తము తేది 20-02-2025 కు వాయిదా వేసి ఉన్నారు కావునఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపు కొనవలయును లేని యెడల కోర్టు వారు కేసును మీపరోక్షంగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
పెళ్ళూరి రామకృష్ణ
అడ్వకేట్లు, ఒంగోలు

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా ఒంగోలు టౌను, ఇస్లాంపేట, 6వ లైను నివాసి -షేక్ ముంతాజ్ బీబీ పురుష్ ముంతాజ్ బేగం భర్త జాని బాష అనువారు నాకు యిచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా లోగా

నా క్లయింటు తేది. 05-06-1984 న 1) షేక్ అబ్దుల్ మజీత్ తండ్రి జైనులుద్దీన్, 2) షేక్ సాలార్ సాహెబ్ తండ్రి నజీర్ మొహిద్దీన్, 3) షేక్ అదాం తండ్రి ఇబ్రహీం, ఇస్లాంపేట, 6వ లైను, ఒంగోలు టౌను అనువారల నుండి ఒంగోలు సబ్ రిజిష్ట్రరు ఆఫీసులో దస్తావేజు నెం.2028/1984 రుగా విక్రయ దస్తావేజు పొంది. ఆ ఆస్తిని సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్నాము. తేది. 02-02-2025న ఉదయం 10.00 గం.ల సమయంలో నా క్లయింటు ఒరిజనల్ దస్తావేజు నెం. 2028/1984 ఒంగోలు టౌనులోని శ్రీనివాస థియేటర్ వద్ద గల జిరాక్స్ సెంటరు నందు సదరు దస్తావేజును తన భర్తతో కలిసి జిరాక్స్ తీయించుకున్న తదుపరి ఆటోలో తన యొక్క ఇంటికి వెళ్ళి పరిశీలించగా సదరు దస్తావేజు కనిపించలేదు. సదరు ఆటో కోసం ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయినది. పై దస్తావేజు ద్వారా ఎవరైనా అక్రమ లావాదేవీలు జరిపిన యెడల సదరు లావాదేవీలకు నా క్లయింటు యొక్క హక్కులను బద్ధపరచజాలవు, పై దస్తావేజు ద్వారా ఎవరైనా అక్రమ లావాదేవీలు జరిపిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును..

ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా దస్తావేజు నెం.2028/1984, తేది. 05.06.1984న ఒరిజనల్ ఎవరికైనా దొరికిన యెడల దానిని నాయొక్క ఆఫీసుకు చేర్చగలరని తెలియజేయడమైనది.

ఇట్లు
విస్సా మస్తాన్ రావు
అడ్వకేట్ జిల్లా కోర్టు ఎదురు,
గ్రౌండ్ ఫ్లోర్
గోల్డెన్ టవర్స్, ఒంగోలు
సెల్ నెం.9491315932

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కం ఎనిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 1745/2024
OS No : 101/2009

Between

బోడపాటి హరిబాబు మరియు ఒకరు
....పిటిషనర్లు/ప్రతివాదులు

వర్సెస్

నూర్ ఖాన్ (డైడ్) మరియు ఇతరులు
.....రెస్పాండెంట్లు

TO

R44)Sk జువజున్నిస భర్త లేట్ ఖాదర్ మొహిద్దీన్
వయస్సు 75 సంవత్సరాలు ముస్లిం

R45) షేక్ సబ్దార్,తండ్రి లేట్ ఖాదర్ మొహిద్దీన్
వయస్సు 55 సంవత్సరాలు ముస్లిం

R46) షేక్ ఆసిఫ్ తండ్రి ఖాదర్ మొహిద్దీన్
వయస్సు 49 సం ముస్లిం

R47) షేక్ గౌహర్ భర్త లేట్ అహ్మదుల్లాఖాన్
వయస్సు 49 ముస్లిం

R48) షేక్ ఇష్రాద్ భర్త షేక్ ఖాలీం
వయసు 51 సంవత్సరాలు ముస్లిం

పై వారి అందరిని నివాసం ఎస్.కె ఖాదర్స్ బిల్డింగ్ ఇస్లాంపేట ఒంగోలు టౌన్ ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో కోర్టు వారు మీకు నోటీసులు పంపినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు మీకు నోటీసులు నిమిత్తము తేది 20.02.2025 కు వాయిదా వేసి ఉన్నారు కావునఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలయును లేని యెడల కోర్టు వారు కేసును మీపరోక్షంగా తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
పెళ్ళూరి రామకృష్ణ
అడ్వకేట్లు, ఒంగోలు

అదృశ్యమై.. విగతజీవిగా మారి ..

- అడుసుమల్లి ఎస్‌సి కాలనీలో విషాదం
- స్నేహితుల వల్లే సందీప్ మృతి చెందినట్లు బంధువుల ఆరోపణ
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ

ప్రజాశక్తి- పర్చూరు

గత రెండు క్రితం అదృశ్యమైన యువకుడు కాలువలో పడిమృతి చెంది విగతజీవిగా కనిపించాడు. ఆ యువకుడి మృతదేహం మంగళవారం లభ్యమైంది. దీంతో మండల పరిధిలోని అడుసుమల్లి ఎస్‌సి కాలనీలో విషాదం చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం... ఎస్‌సి కాలనీకి చెందిన కుంచాపు సందీప్ (15) గత రెండురోజులుగా కనిపించడం లేదు. దీంతో బంధువులు సందీప్ ఆచూకీ కోసం చుట్టు ప్రక్కల గ్రామాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

సందీప్ అడుసుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు సుజాత, కిషోర్ బాబు ఏడేళ్ల క్రితం ఇద్దరు ఒకే రోజు ఆత్మహత్య


మృతిచెందిన సందీప్

చేసుకున్నారు. దీంతో సందీప్, అతని అక్క అనాధలుగా మిగిలారు.. ఇటీవల సందీప్ అక్కకు వివాహం చేశారు. దీంతో ఆమె ఉప్పుటూరు గ్రామంలో ఉంటుంది. సందీప్ తమ బాబాయి ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి బయటకు వెళ్ళి వస్తానని చెప్పి టివిఎస్ ద్విచక్రవాహనంపై వెళ్ళాడు. ఎంత సేపటికీ రాకపోవడంతో ఫోన్ చేశారు. గంట తర్వాత వస్తానని స్నేహితుల ఫోన్ మెసేజ్ పంపాడు. అయితే సోమవారం ఉదయం వరకూ రాలేదు. దీంతో సందీప్ తన అక్క దగ్గరకు వెళ్లి ఉంటాడని భావించి కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేశారు. ఆమె తమ ఇక్కడికి రాలేదని చెప్పింది. దీంతో సందీప్ కనిపించడం లేదని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి సందీప్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఎసికాలనీ సమీపంలోనున్న లిఫ్ట్ ఇరిగేషన్ బావి వద్ద సందీప్ తీసుకెళ్లిన ద్విచక్రవాహనం, ఆయన చెప్పులు పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. బంధువులకు సమాచారం అందించారు. వారి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. బావి ప్రక్కనే ఉన్న కాలువలో సందీప్ మృతదేహం ఉండటాన్ని గమనించి భోరున విలపించారు. సమాచారం అందుకున్న పర్చూరు ఎస్ఐ సురేష్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సందీప్ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాడని,స్నేహితుల వల్లే చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. సందీప్ మృతిపై లోతైన విచారణ జరిపి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్‌పిటిసి సుబ్బయ్య

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నిజాంపట్నం :

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగిన ఘటనలో మూడు పూరి ఇళ్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటన నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి పంచాయతీ పరిధిలోని కొమరవోలు గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. దీంతో బాధితులు ఒంటిపై దుస్తులతో మిగిలారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి నియోజకవర్గ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. . ఈ కార్యక్రమంలో ఆముదాలపల్లి సర్పంచి నర్రా కష్ణ వెంకమ్మ, విఆర్ఒ నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మురళి, పందరబోయిన శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గంగ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రంలో తహశీల్దారు పరిశీలన

ప్రజాశక్తి - రేపల్లె

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ కె. సాంబశివరావు, తహశీల్దారు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. పదో వార్డులోని ప్రకాశం ఎలిమెంటరీ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్‌కు ఎలాంటి అవాంతరాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రంలో మెడికల్, లైటింగ్


పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న తహశీల్దారు

ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్ఐ రాంబాబు, రెవెన్యూ డిజిటల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళకు రక్తదానం

అద్దంకి : రక్తహీనతతో బాధ పడుతున్న కాకానిపాలెంకు చెందిన సందిరెడ్డి హనుమాయమ్మకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. దీంతో హనుమయమ్మ కుటుంబ సభ్యులు రోటరీ క్లబ్ ప్రతినిధులను సంప్రదించారు. రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ కార్యదర్శి చుండూరి మురళి సుధాకరరావు పాత దామావారి పాలెనికి చెందిన షేక్ అబ్దుల్ మాలిక్‌ను ప్రోత్సహించి రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


రక్తం అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి- వేటపాలెం

త్వరలో చీరాలలో టిడిపి ఇన్‌ఛార్జిగా మంత్రి గొట్టి పాటి రవి, ఆతర్వాత అధికారం ఎవరిదో తెలుసుగా ? ఆమంచి మై హీరో అని ఇన్ పర్చూరు అనే ఫేస్ బుక్‌లో టిడిపికి డ్యామేజీ కలిగేలా పోస్టు పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక టిడిపి నాయకులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు, నాయకులు నాసిక వీర భద్రయ్య , జాగ్రత్తని పోతురాజు, కీర్తి పూర్ణ చంద్రరావు, గొర్ల రాముడు, కొత్త నాగరాజు, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల పెంపకందారులు

అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

కోళ్లకు అంతుచిక్కని వైరస్ సోకుతుందని, దాని పట్ల కోళ్ల పెంపకం రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ నాంచారయ్య తెలిపారు. కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపిస్తున్న కోళ్ల తెల్లవారే సరికి అనారోగ్యంతో మత్యువాత పడుతున్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్ల ఇలా మత్యువాత పడుతున్నాయి. ఈ వైరస్ నిర్ధారణ నిమిత్తం శాంపిల్స్‌ను పూణేలోని వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయ్యేలోపు పెంపకందారు బయో సెక్యూరిటీ మెజర్స్ తీసుకోవాలన్నారు. కోళ్ల ఫారాల్లో ఒకరోజు బ్లీచింగ్, మరుసటి రోజు ఫినాయిల్‌తో శుభ్రపరచుకోవాలన్నారు. చనిపోయిన కోళ్ళని కాల్చి వేయడం లేదా మూడు అడుగుల గోయ్ తీసి అందులో పూడ్చి పెట్టాలన్నారు. చచ్చిన కోళ్లను తినవద్దని ప్రజలకు సూచించారు.

నిజాంపట్నం : పౌల్ట్రీ రైతులందరూ బయో



మాట్లాడుతున్న డాక్టర్ నాంచారయ్య

సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని రేపల్లె పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ బి.నాంచారయ్య సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో వైరస్ కారణంగా నాటు కోళ్లు, బ్రాయిలర్, లేయర్స్ పెద్ద ఎత్తులో చనిపోతున్నట్లు తెలిపారు. వైరస్ నిర్ధారణ నిమిత్తం శాంపిల్స్‌ను పూణేలోని వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌కు పంపినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో చనిపోయిన కోళ్ళని ఎట్టి పరిస్థితుల్లోనూ తినరాదని తెలిపారు.

ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటును

రాజకీయం చేయొద్దు : టిడిపి

ప్రజాశక్తి - చీరాల

చీరాలలో కుల రాజకీయాలు, శవ రాజకీయాలు, ఇసుక, రేషన్ దందాలు అయిపోయాయని, ఇప్పుడు ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటును రాజ కీయం చేస్తున్నారని, అందుకు


ఎన్‌టిఆర్ చిత్రపటాన్ని శుద్ధి చేస్తున్న టిడిపి నాయకులు

బాపట్ల ఎంపీ సూత్రధారని టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను తెలిపారు. ఎమ్మెల్యే ఎం.ఎం .కొండయ్య, టిడిపి నాయకులు లేకుండా వైసిపి కౌన్సిలర్లు హడావుడిగా ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. గడియార స్తంభం సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు వైసిపి కౌన్సిలర్లు శంకుస్థాపన చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ఎన్‌టిఆర్ ఇగ్రహాన్ని పసుపు నీళ్లలో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న చీరాల నియోజకవర్గంలో గొడవలు సష్టించే విధంగా కొందరు వ్యక్తులు విగ్రహ రాజకీయాలకు తెర తీసినట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఏర్పాటు చేయాలని తాము సన్నహాలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే రూ.100 పూలదండలు, సాదా సీదా ఫ్లెక్సీ వేయించి తూతూ మంత్రంగా శంకుస్థాపన చేయటం దుర్మార్గమన్నారు. బాపట్ల ఎంపీ అండదండల తోనే వైసిపి కౌన్సిలర్లు ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రజిని, కూటమి నాయకులు గూడూరి శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మూలగుంటపాడులో డిప్యూటీ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. దీంతో కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు డిప్యూటీ కలెక్టర్ వరకుమార్ మంగళవారం మూలగుంట గ్రామాన్ని సందర్శించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి ఒంగోలు పార్లమెంట్ న్యాయ విభాగం అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. భూముల రిజిస్ట్రేషన్ నిలిచిపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రవి, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ బ్రహ్మం, టిడిపి నాయకులు చిగురుపాటి శేషగిరి, సరాల సుధాకర్‌రావు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, గంగవరపు వెంకట్రావు, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనకు అనుమతులు లేవు

కమిషనర్ అబ్దుల్ రఫీ

ప్రజాశక్తి - చీరాల



మాట్లాడుతున్న కమిషనర్

చీరాల పట్టణంలో విగ్రహాల ఏర్పాటు కోసం శంకుస్థాపనకు అనుమతులు లేవని చీరాల మున్సిపల్ కమిషనర్ షేక్ అబ్దుల్ రషీద్ తెలిపారు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో పాటు విగ్రహ కమిటీ నిర్ణయం తప్పనిసరి అని తెలిపారు. ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటు కోసం శంకుస్థాపన సందర్భంగా తలెత్తిన వివాదాలపై మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడియార స్తంభం సెంటర్ సోమవారం రాత్రి ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు కోసం చేసిన శంకుస్థాపనకు ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. ఏపీ జీవో ఎంఎస్ నెంబర్ 18 ట్రాన్స్‌ఫోర్టు రహదారులు మరియు భవనములు,డిపార్ట్మెంట్ 2013 లో సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు పబ్లిక్ రోడ్స్, సైడ్ వేవ్స్ మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో విగ్రహల ఏర్పాటు, ఏ విధమైన కట్టడాలను నిర్మించరాదని తెలిపారు. విగ్రహ నిర్మాణానికి వచ్చిన అర్జీలు కౌన్సిల్ పర్మిషన్ తో విగ్రహ కమిట దృష్టిలో ఉంచి కలెక్టర్ అనుమతితో మాత్రమే విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలా కాకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే అది చట్టరీత్యా నేరమని తెలిపారు. గడియార స్థంభం సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇచ్చే అధికారం తనకు లేదని ఆయన తెలిపారు.



జ్వాలాతోరణం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు.

మహాప్రస్థానం..

మహా ప్రభంజనం : ఎఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల

శ్రీశ్రీ మహాప్రస్థానం తెలుగు సాహిత్య రంగానికి మహా ప్రభంజనమని అదనపు ఎస్‌పి టిపి. విఠలేశ్వర్ తెలిపారు. మహాప్రస్థానం 75 వసంతాల సందర్భంగా శ్రీశ్రీ సాహిత్య నిధి సౌజన్యంతో ప్రచురించిన 'జ్వాలాతోరణం' పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఫోరం కార్యదర్శి పిసి.సాయిబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్‌పి మాట్లాడుతూ శ్రీశ్రీ అక్షరాలు కత్తులుగా, ఈటెలుగా మారి, బడబాగ్నిని రగులు స్తాయన్నారు. పేదవాళ్ల కన్నీళ్లు తుడుస్తాయని తెలిపారు. అనేకమందికి స్వాంతన కలిగిస్తాయన్నారు. అలాంటి మహాప్రస్థానాన్ని నేటి యువత పఠించి,స్ఫూర్తి పొందాలన్నారు. కార్యక్రమంలో విజయవాడ శ్రీశ్రీ సాహిత్య అధినేత, కవి సింగంపల్లి అశోక్ కుమార్, శ్రీశ్రీ జాతీయ పురస్కార గ్రహీత అడుసుమిల్లి మల్లికార్జున, చిత్రకారుడు జీవి, ఉపాధ్యాయులు రామకష్ణ, అధ్యాపకులు అబ్దుల్ కలాం, ఇక్కుర్తి శ్రీనివాస్, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, మానవత కార్యదర్శి ఎం. ప్రసన్నాంజనేయులు, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - కర్లపాలెం

అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలు, ఎదగొళ్లపాలెం హైస్కూల్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అధికారం' అండతో...

టిడిపి నాయకుడి దౌర్జన్యం

- పంట ధ్వంసం చేసి రహదారి ఏర్పాటు
- పోలీసు సమక్షంలోనే బాధిత రైతుపై దాడి

ప్రజాశక్తి-వేమూరు

అధికార పార్టీ అండదండలతో నాయకులు ఆగడాలకు అంతు లేకుండా పోతుంది. బలహీన వర్గాలకు చెందిన వారి పంటలను అధికార పార్టీ నాయకులు పోలీసుల సమక్షంలోనే ధ్వంసం చేసి రహదారి ఏర్పాటు చేశారు. ఈ ఘటన ఆలస్యంగా మంగళవారం వెలుగులోకి వచ్చింది. అందిన వివరాల ప్రకారం... వేమూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని గుంటూరు గూడెంకు చెందిన పేద రైతు మారేడు ప్రసాదుకు ఎ1.06 సెంట్ల భూమి ఉంది. దాని ప్రక్కనే మరో రెండు సెంట్ల ఉంది.దాని ప్రక్కనే అదే గ్రామానికి చెందిన వ్యాపారవేత్త టిడిపి నాయకులు వేములపల్లి రవి కరణ్ పొలం ఉంది. రవి కిరణ్ తన పొలంలోకి రహదారిని ఏర్పాటు చేసుకోవడానికి గత ఏడాది ప్రయత్నించాడు. ప్రసాద్, రవికిరణ్ ఉన్న రికార్డుల ప్రకారం సర్వే చేశారు. ఆ భూమిలో రవికిరణ్ ఎలాంటి హక్కులు లేనట్లుగా తేలింది. దీంతో కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టిన తర్వాత రవి కిరణ్ మరో మారు రహదారిని ఏర్పాటు చేసుకునేందుకు అధికారాన్ని అడ్డం పెట్టుకున్నాడు. పోలీసుల సమక్షంలో ప్రసాద్‌కు చెందిన భూమిలోని కండెదశలో ఉన్న మొక్కజొన్న పంటను తొలగించి రహదారి ఏర్పాటుకు ప్రయత్నించాడు. అడ్డుకొనేందుకు ప్రయత్నించిన ప్రసాద్ తండ్రిపై రవికిరణ్ అనుచరులు దాడి చేశారు. అతని వద్ద ఉన్న పత్రాలను బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నించారు. ముళ్ళ కంపలోకి నెట్టడంతో తమ తండ్రికి తీవ్ర గాయాలు అయినట్లు బాధితుడు ప్రసాద్ వాపోయాడు. రవికిరణ్ రౌడీలు, పోలీసులతో తమను నిర్బంధించి దౌర్జన్యంగా పంట పొలాన్ని ధ్వంసం చేసి అక్రమంగా రహదారిని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తమ పొలాన్ని ధ్వంసం చేసే సమయంలో సిఐ, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది అక్కడే ఉన్నట్లు తెలిపారు. తమ పంట ధ్వంసం చేసిన ఘటనపై ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు స్వీకరించలేదని వాపోయాడు. గాయపడిన తమ తండ్రిని 108 వాహనం ద్వారా వైద్యశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.



రహదారి కోసం పంటను తొలగిస్తున్న ప్రొక్లెయిన్



రోడ్డు ఏర్పాటుకు కోసం ట్రాక్టర్‌తో తెచ్చిన మట్టి

సివిల్ కేసులో పోలీసుల దౌర్జన్యమా ?

భూ వివాదాలు, సివిల్ తగాదాల విషయంలో పోలీసుల జోక్యం తగదని నిబంధనలు చెబుతున్నాయి. అయినప్పటికీ పోలీసులు అవేమి పట్టించుకోకుండా వ్యవహరించడం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వ పాలనలో అధికార పార్టీ నాయకులు దౌర్జన్యాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ పేదలను బలి చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు , ప్రజాప్రతినిధులు చొరవ చూపి అధికార పార్టీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని బాధితులు కోరారు.

వైద్యశాల నుంచి ఫిర్యాదు అందింది : ఎస్‌ఐ

ప్రసాద్ తండ్రిపై జరిగిన దాడి ఘటనపై వైద్యశాల నుంచి తమకు ఫిర్యాదు అందినట్లు కొల్లూరు ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. ఫిర్యాదును పరిశీలించి కోర్టు అనుమతితో కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ తెలిపారు.

చేనేత రంగానికి బడ్జెట్ తగ్గింపు అన్యాయం

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

దేశవ్యాప్తంగా 1.60 కోట్ల మంది జీవనోపాధిని పొందుతున్న చేనేత రంగానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం రూ. 200 కోట్ల కేటాయించటం దుర్మార్గమని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా చేనేత పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.60 లక్షల మంది ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముష్టివేసినట్లు కేవలం రూ. 200 కోట్ల కేటాయించడం చూస్తుంటే చేనేత రంగంపై పాలకులకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు.



మాట్లాడుతున్న బాలాజీ

పార్లమెంట్ మాజీ సభ్యులు విజయ్ సాయిరెడ్డి గత బడ్జెట్ సమయంలో కనీసంగా చేనేతకు రూ. 20 వేల కోట్ల కేటాయించాలని కోరినట్లు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం చూసినా రూ. 10 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉందన్నారు. ఎన్నికల సమయంలో చేనేత రంగానికి చేనేతలకు అధిక నిధులు కేటాయిస్తామని, వారి అభివృద్ధికి కృషి చేస్తామని వేదికలపై వాగ్దానాలు చేయడంతప్ప ఆచరణలో ఎక్కడా అమలు కాలేదని బాలాజీ విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి చేనేత కార్మికులకు, చేనేత పరిశ్రమకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా చేనేత కుటుంబాలు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరిం చారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు, చేనేత కార్మిక సంఘం నాయకులు కె.వీరమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లి విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి -వేటపాలెం

గత నెల 19న రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ఎడ్యుకేషనల్ ఎపి ఫని మెరిట్ టెస్ట్(ఇఇఎంటి) మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో మండల పరిధిలోని పందిళ్లపల్లి హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న సజ్జా దివ్యశ్రీ వేటపాలెం మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా సజ్జా దివ్యశ్రీకి మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెడబలిమి శేఖరరావు మాట్లాడుతూ ఎపి ఫని ఆధ్వర్యంలో 2012 నుంచి యస్. సిఇఆర్‌టి సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏడో తరగతి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను చిన్నతనం ఆన్‌లైన్‌లో డిజిటల్ పోటీ పరీక్షల్లో సిద్ధం చేసేందుకు ప్రిలిమ్స్, మెయిన్స్‌లో పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, సమయ నిర్వహణ లాంటి నైపుణ్యాలను పెంపొందించడమే ఈ సంస్థ యొక్క లక్ష్యమని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన సజ్జా దివ్యశ్రీకి మెమొంటో, సర్టిఫికెటు, బహుమతి ఎంఇఒ చేతుల మీదుగా త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. సజ్జా దివ్యశ్రీ కి ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లోనూ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం దివ్యశ్రీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, ఓల్డ్ స్టూడెంట్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి శ్రీమన్నారాయణ, కార్యదర్శి దశరథ రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు, ఉపాధ్యాయులు గుంటూరు శివశంకర్, ఉమ్మిటి. వేణు గోపాలరావు, బత్తుల నీలిమ, చెరుకూరి భవానీ దేవి, లలితా పరమేశ్వరి, విఎల్ఎన్ నరసింహం, వై. రత్నం, కొండేపి హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యశ్రీని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.40,98,23,014 ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలైనట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మీనాయక్ తెలిపారు. ప్రకాశం జిల్లాలో వివిధ కళాశాలల్లో డిగ్రీ నుంచి పీజీ, ఇంజనీరింగ్ మెడికల్ కోర్సులు చదువు తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ మైనార్టీ విద్యా ర్థులకు తొలి విడతగా ఈ నిధులు మంజూ రైనట్లు ఆయన తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ విద్యార్థులు 11,340 మందికి రూ.12,83,36,691 నిధులు విద్యార్థుల ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. గిరిజన సంక్షేమం ద్వారా 1097 మంది విద్యార్థులకు రూ.2,88,75,674, బీసీ సంక్షేమ శాఖ ద్వారా 14,543 మంది విద్యార్థులకు రూ 10,61,44,667, ఈబీసీ శాఖ ద్వారా 10772 మంది విద్యార్థులకు రూ.10,54,81,839, ముస్లిం మైనార్టీ శాఖ ద్వారా 2513 మంది విద్యార్థులకు రూ.2,11,47,464, కాపు సం క్షేమ శాఖ ద్వారా 2750 మంది విద్యార్థులకు రూ.1,94,87,254, క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 35 మంది విద్యార్థులకు రూ.3,49,425 కళాశాల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. ఎస్సీ విద్యార్థులకు మినహాయించి మిగిలిన విద్యార్థులందరికీ ట్యూషన్ ఫీజులను విద్యార్థులు చదువుతున్న కళాశాలల ఖాతాలకు జమ చేశామన్నారు. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యం, ప్రిన్సిపాళ్లు గుర్తించాలని కోరారు.

అంధుడికి రూ.80 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్‌లో నివసించే వరికుప్పల బాలరాజు గ్రానైట్ కంపెనీలో పనిచేస్తుండగా అక్కడ జరిగిన ప్రమాదంలో చూపు కోల్పోయాడు. అంధత్వంతో పాటు ఇతర అనారోగ్య సమస్యల కారణంగా ఏ పనీ చేయలేని స్థితికి వెళ్లాడు. ఆయన భార్య ఇళ్లల్లో పనిచేసుకుంటూ కష్టపడి కుటుంబం నడుపుకుంటోంది. చిరు వ్యాపారం పెట్టుకొనేందుకు ఒంగోలులోని సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్‌ను సంప్రదించారు. సర్దార్ ప్రవాస భారతీయులైన మహేష్ తుమ్మలతో మాట్లాడి వారి సహకారంతో మంగళవారం ట్రస్ట్ కార్యాలయం



చెక్కు అందజేస్తున్న షహనాజ్

లో చైర్మన్ సయ్యద్ షహనాజ్ ద్వారా రూ.80 వేల ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో సర్దార్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పర్యావరణ కాలుష్యాన్ని నిలువరించేందుకు మనమంతా కృషి చేయాలని ప్రకాశం జిల్లా డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కె.వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఒంగోలు పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వికే. గీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం మన కనీస బాధ్యత అన్నారు. మనం నిర్వహించే పనుల వల్ల అన్నీ సుసాధ్యం చేయవచ్చన్నారు.



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

ఇంధన వాడకాన్ని తగ్గించడంతో పాటు, ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్స్ భూమిలో కొన్ని వేల సంవత్సరాల వరకు విలీనం కావని, ఈ కారణంగా భూమి వేడెక్కటం వంటి పరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు. దీని వల్ల భూగర్భ జలమట్టం ఇంకిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇంటి పరిసరాలలో చెట్లు నాటడం, చెత్తను కాల్చకుండా, కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ వాడకం కూడా తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిదుకూరు శివరాం, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు 50 శాతం దరఖాస్తులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు ప్రక్రియ 50 శాతం పూర్తయినట్లు బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాటికి జిల్లాలోని 38 మండలాల పరిధిలో 3068 దరఖాస్తులు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. వివిధ సచివాలయాల పరిధిలో ఈ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. మంగళవారం నాడు కంభం, బెస్తవారి పేట, దోర్నాల్లోని పలు సచివాలయాలను సందర్శించినట్లు ఆయన వివరించారు. ఏడో తేదీలోగా దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించినట్లు పేర్కొన్నారు.



దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఈడీ

'పల్లె వెలుగు' ప్రయాణికులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పల్లె వెలుగు సర్వీస్‌లో ప్రయాణం చేసే ప్రయాణికులను ప్రోత్సహిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ డి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నాడు వివిధ రూట్లలో ప్రయాణించి డ్రాలో గెలుపొందిన వారికి సీఎంఆర్ జువెలరీ వారిచే బహుమతులు అందించారు. డ్రాలో గెలుపొందిన ప్రయాణికులు తాళ్లూరు రూట్‌లో ఎస్ ప్రసన్న, కొనిజేడు పొందూరు రూట్‌లో తాళ్లూరి కోటేశ్వరమ్మ గుండాయపాలెం రూట్లో పి ఆంజనేయులుకు సీఎంఆర్ అధినేత మావూరి శ్రీనివాసరావు ద్వారా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఒంగోలు డిపో పరిధిలో పొందూరు, తాళ్లూరు, గుండాయపాలెం రూట్లో పల్లె వెలుగు సర్వీస్ లో గిఫ్ట్ స్కీము అమలు చేస్తున్నట్లు తెలిపారు. 15 రోజులకు ఒకసారి డ్రా తీసి ప్రయాణికులకు బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఎం నాయక్, ఎం అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.

క్యాన్సర్ నుంచి రక్షణ కోసం

జీవనశైలిలో మార్పు అవసరం

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రాణాంతకమైన కేన్సర్ వ్యాధి బారి నుంచి ప్రజలు తప్పించుకోవాలంటే జీవనశైలిలో మార్పు రావాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన ర్యాలీని కలెక్టర్ వెంకటమురళి జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ పాఠశాల విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, క్యాన్సర్ ముప్పును నిరోధిద్దాం అంటూ విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినదించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవ హారం నిర్మించారు. కేన్సర్‌ను ఎదుర్కోవడానికి ప్రజల ఆహార అలవాట్లలో మార్పు అవసరమని కలెక్టర్ చెప్పారు. చెడు వ్యసనాలు మానాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పుడే కేన్సర్ వ్యాధిని అరికట్టగలమన్నారు. దశలు దాటితే ప్రాణాంతకమన్నారు. గంజాయి వంటి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

మాదకద్రవ్యాలకు బానిసలై కేన్సర్‌కు గురికావొద్దని చెప్పారు. నిండు నూరేళ్ల జీవించాలంటే మీ ఆరోగ్యం మీ చేతిలోనే ఉందన్నారు. మీ అలవాట్లు, జీవనశైలిలో మార్పు ద్వారానే వ్యాధి వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టగలమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, శారీరక శ్రమ ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రజలు చైతన్యవంతులై కేన్సర్ మహమ్మారిని సమాజం నుంచి పారదోలాలన్నారు. ఎన్నో ప్రమాదకరమైన రోగాలు, వ్యాధులు, వైరస్‌లతో మానవజాతి ఇబ్బందులు పడినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. దుర్వ్యసనాలు, మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లు, నిర్లిప్తత, అవగాహన లోపంతో ప్రజలు కేన్సర్‌కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి నివారణకు పూర్తిస్థాయిలో మందులు లేనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జీవనయానంలో మార్పుల కొరకు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. వ్యాయామం చేస్తూ, సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మానవ మనుగడలో వ్యాధులను అధిగమించవచ్చని, సర్వసాధారణంగా ప్రజలలో అధిక సంఖ్యలో నమోదయ్యే బిపి, షుగర్ వ్యాధుల నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. నేటి యువత దేశం, సమాజానికి ఉపయోగపడేలా క్రమశిక్షణతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, డిఆర్‌డిఏ పీడీ పద్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు, ఎన్‌సిడిసి.డి. డాక్టర్ సౌజన్య పాల్గొన్నారు.

11న చలో ఢిల్లీకి తరలిరావాలి

ఎల్ఐసి ఏఓఐ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు ఆ కార్మికులు చేస్తున్న ఉద్యమ స్ఫూర్తితో ఎల్ఐసిని కాపాడుకోవడం కోసం ఎల్ఐసి ఏజెంట్లు ఉద్యమించాలని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎలైసిఎఓఐ) నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి నరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో యూనియన్ ఒంగోలు బ్రాంచ్ 5వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఎల్ఐసిని విచ్ఛిన్నం చేసేందుకు మోడీ ప్రభుత్వం అనేక కుట్రలకు పాల్పడు



మాట్లాడుతున్న నరసింహారావు

తుందన్నారు. ఐఆర్డిఎని అడ్డుపెట్టుకొని సంస్థను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ ప్రయత్నాలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 11న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో ఏజెంట్లు వేలాదిగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, బ్రాంచి సీనియర్ నాయకులు కె.బాలచంద్రం, నల్లూరి వెంకట్రావు, బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు యం.వెంకటేశ్వర్లు, సి.హెచ్.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. బ్రాంచి మేనేజర్ యస్.డి.రెహమాన్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు వై.ప్రసాద్,ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూని రాంబాబు, నాయకులు కేశవరావు, సిఐటియు నగర అధ్యక్షులు సి.హెచ్.రాంబాబు సౌహార్ద సందేశాలిచ్చారు.

లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి
- ఘనంగా 'శ్రీ ప్రతిభ' విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత సాధారణ విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దిన ఘనత శ్రీ ప్రతిభ విద్యా సంస్థలకే దక్కుతుందన్నారు. శ్రీ ప్రతిభ, గురుదత్త విద్యాసంస్థల 43వ వార్షికోత్సవం ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని పేర్నమిట్టలో గల శ్రీ ప్రతిభ విద్యా సంస్థల ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్రస్థాయి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు హాజరయ్యారు. వీరికి శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్



మాట్లాడుతున్న మంత్రి స్వామి

నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఈఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువు చాలా కీలకమైందని, ఈ వయసులో అందరూ విద్యపైనే దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల మెరుగైన విద్య కోసం ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. అనంతరం సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత లక్ష్యాలను సాధించాలంటే విద్య ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన రావు మాట్లాడుతూ నల్లూరి వెంకటేశ్వర్లు చూపిన మార్గంలో ఆయన కుమారులు సీతారామాంజనేయులు, జయప్రకాష్ నారాయణ్ విద్యాసంస్థలు అభివృద్ధికే పాటు పడటం శుభ పరిణామమన్నారు శ్రీ ప్రతిభ విద్యా సంస్థలు చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమ సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, సంతనూతలపాడు తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, డిఈఓ కిరణ్ కుమార్, డివిఈఓ శ్రీనివాసరావు, డిప్యూటీ డిఈఓ చంద్రమౌళి, కార్పొరేటర్ చంద్రశేఖర్, విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఈఓ నల్లూరి జయప్రకాష్‌నారాయణ్ పాల్గొన్నారు.



అలరించిన విద్యార్థుల నృత్యం

స్థలం వివాదంలో ఘర్షణ

కోవిలంపాడులో ఉద్రిక్త వాతావరణం

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

మండలంలోని కోవిలంపాడులో స్థలం విషయంలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. కోవిలంపాడు రెవెన్యూలోని సర్వే నెంబర్ 215/3లో 1990 ప్రాంతంలో దాదాపు 50 మంది మైనార్టీలకు గృహాలు నిర్మించుకునేందుకు పట్టాలు మంజూరు చేశారు. ఈ పట్టాలు మంజూరు చేసిన స్థలంలో లే అవుట్ వేయక పోవడంతో ఏ స్థలం ఎవరిదో తెలియని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ఈ స్థలంలో గృహాలు నిర్మించుకునే విషయమై గ్రామంలోని వైసీపీ, టిడిపి వర్గాల మధ్య కొద్ది రోజులుగా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఒక వర్గానికి చెందిన వ్యక్తి గృహం నిర్మించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా మరో వర్గం వారు అభ్యంతరం తెలిపారు. దీంతో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగి తోపులాటకు దారితీసింది. ఈ తోపులాటలో ఒంగోలు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి షేక్ రజాబ్ బాషా చొక్కా చిరిగిపోయింది. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో షేక్ రజాబ్ భాష పామూరు సీఐ భీమా నాయక్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, వైసిపి వర్గానికి చెందిన వారు 100కు ఫోన్ చేశారు. దీంతో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, పలువురు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఇరువర్గాల వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నట్లు తెలుస్తోంది.



వివాదానికి కారణమైన స్థలం



వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ వెంకటేశ్వర్లు

వివాదాస్పద స్థలంలో కట్టడాలు నిర్మిస్తే చర్యలు

కోవిలంపాడు గ్రామంలోని వివాదాస్పద స్థలంలో కట్టడాలు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు తెలిపారు. కోవిలంపాడు గ్రామంలోని ముస్లిం మైనార్టీల మధ్య వివాదాస్పదంగా మారిన 215/3 సర్వే నెంబర్‌లోని స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. పట్టాలు పొందిన వారికి ఎవరి స్థలం ఎక్కడ ఉందో హద్దులు లేకపోవడాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాలు మంజూరు చేసిన స్థలాన్ని సర్వే చేసి, ప్లాట్లు వేసి, హద్దులు నిర్ణయించే వరకు పట్టాలు పొందిన వారు ఆ స్థలంలో ఎటువంటి కట్టడాలు నిర్మించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ బ్రహ్మానంద రెడ్డి, వీఆర్వో తిరుపతయ్య, విలేజ్ సర్వేయర్ జీవిత, టిడిపి నాయకులు సయ్యద్ దౌలత్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.



లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

బయోగ్యాస్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు మంత్రి లోకేష్ హామీ

ప్రజాశక్తి-కనిగిరి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందించి సుదీర్ఘంగా చర్చించుకున్నారు. కేజీబీవీ స్కూల్స్‌లో వసతులు, స్టాఫ్ కొరత, ట్రిపుల్ ఐటీ మరియు సాంకేతిక కారణంగా వాయిదా పడిన రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ గురించి చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ వీలైనంత త్వరలో బయోగ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేద్దామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. అనంతరం నడికుడి–శ్రీ కాళహస్తి భూసేకరణ జరుగుతున్న తీరు మరియు పెండింగ్ పనుల గురుంచి సిఎస్ విజయానంద్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. ఆర్టీసీ ఎండీ సిహెచ్ ద్వారకా తిరుమలరావును కలిసి పలు సమస్యలపై చర్చించడం జరిగింది.

రూ.లక్ష విరాళం అందజేత

ప్రజాశక్తి-కనిగిరి

రథసప్తమి సందర్భంగా మంగళవారం కనిగిరిలో వెంకటేశ్వర స్వామి స్వామివారికి రథ పూల అలంకరణ కోసం కనిగిరి వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి రూ.50 వేలు, పల్నాటి తిరుపతిరెడ్డి రూ.50 వేలు మొత్తంగా లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పల్నాటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వారు కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సుఖశాంతులు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.



చెట్లు తొలగిస్తున్న సిఐ

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: సిఐ

ప్రజాశక్తి-కొండపి

వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొండపి సర్కిల్ సిఐ జి.సోమశేఖర్, కొండపి ఎస్ఐ ప్రేమకుమార్ వాహనదారులకు తెలిపారు. మంగళవారం కొండపి నుంచి పెరిదేపికి వెళ్లే దారిలో పొగాకు బోర్డు దాటిన తర్వాత యాక్సిడెంట్స్ నిరోధించుటలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ముళ్లపొదలను, చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు మోటర్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, వాహనం నడుపు సమయంలో ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటించాలన్నారు. ట్రాక్టర్లలో ప్రయాణం చేసే సందర్భంలో డోర్లు ఓపెన్ చేయరాదని, ఆటోలో పరిమితికి మించి ఎక్కించుకోరాదని సూచించారు.

ఆశా కార్యకర్తల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-దొనకొండ

మండల ఆశా కార్యకర్తల నూతన కమిటీ ఎన్నికను సీఐటియు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటియు గౌరవాధ్యక్షుడిగా చిరుపల్లి అంజయ్య, ఆశా వర్కర్ల అధ్యక్షురాలిగా పగిడిపోగు షాలెంకుమారీ, కార్యదర్శిగా ఎండ్లూరి నాగేంద్రమ్మ, ఉపాధ్యక్షురాలిగా వడ్లమూడి రాజేశ్వరీ, కోశాధికారిగా నూనె దీప, కమిటీ సభ్యులుగా పారి బంగారమ్మ, కర్నాటి రమణ, ధూపాటి రమణ, మల్లెల రమాదేవి, ఎం.అంజలీదేవి, పి.సునీత, సందు గోవిందమ్మ, వై.వెంకటమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీఐటియు గౌరవాధ్యక్షుడు అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలుపర్చాలని, సూప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, సంక్షేమ పథకాలు కల్పించాలని, పని వత్తిడి తగ్గించాలని, ఆశా వర్కర్లు తమ హక్కుల కోసం సీఐటియు యూనియన్‌ను ఏర్పర్చుకోవటం జరిగిందన్నారు.



ఆశా వర్కర్ల నూతన కమిటీ సభ్యులు

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన షాలెం కుమారీ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం తమవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. సీఐటియు నేతృత్వంలో హక్కుల సాధనకు పట్టుదలతో పనిచేస్తామని ఆశా కార్యకర్తలు సహకరించాలన్నారు.



షాలెం కుమారి

కృషి, పట్టుదలతో విజయం సాధించాలి

వేడుకగా వీరిశెట్టి విద్యాసంస్థలో వీడ్కోలు సభ

ప్రజాశక్తి-పొదిలి

విద్యార్థులు కృషి, పట్టుదలతో విజయాన్ని సాధించాలని తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం శ్రీ వీరిశెట్టి విద్యాసంస్థల వీడ్కోలు సభ స్థానిక శ్రీ సాయి బాలాజీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. విద్యాసంస్థల సెక్రటరీ కరెస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ విద్యతో పాట కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా జీవితంలో రాణించవచ్చన్నారు. క్రీడల్లో కూడా రాణించడం ద్వారా సమాజంలో అదనపు అవకాశాలు ఉంటాయన్నారు. విద్యాసంస్థలు చేస్తున్న కృషిని అభినందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళారత్న, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమీ మాజీ అధ్యక్షులు పొట్లూరు హరికృష్ణ మాట్లాడుతూ మంచి ఆశయం, మంచి లక్ష్యం, మంచి గమ్యం, మంచి ఆదర్శం, సిద్ధాంతాల కోసం నిరంతరం శ్రమించడమే విజయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం.శ్రీనివాసులు, హెచ్‌ఎం ఎన్‌విఎస్ కుమార్ రెడ్డి, డి.పద్మావతి, పి.కరీమున్ బీబీ, టీడీపీ నాయకులు డాక్టర్ ఇమాంసా, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు, తోట శ్రీనివాసులు, వీరిశెట్టి జూనియర్ కాలేజీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ కృష్ణంరాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ కృష్ణారెడ్డి

సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేయాలి

డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-సిఎస్.పురం

సచివాలయ సిబ్బంది తమ విధి నిర్వహణలో బాధ్యతగా పని చేయాలని డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం సచివాలయం సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇంటింటి సర్వేలో ఎవరైనా ఇంకా మిగిలిపోయినట్లయితే అటువంటి వారిని వెంటనే సర్వే చేయాలన్నారు. ప్రతినెలా పింఛన్లు ఎక్కువగా ఆగిపోతున్నాయని, ఎందుకలా జరుగుతుందని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

సచివాలయాల్లో ఎంపీడీవో తనిఖీ

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలోని హుస్సేన్ పురం, మొగళ్ళూరు సచివాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. ఏఏ సమస్యలపైన ప్రజలు సచివాలయానికి వస్తున్నారో అవన్నీ పరిష్కరించే విధంగా చూడాలన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల సచివాలయ సిబ్బంది గౌరవంగా నడుచుకొని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని రెచ్చగొట్టడమే బీజేపీ అజెండా

ప్రజాశక్తి-పామూరు

మతోన్మాదాన్ని రెచ్చగొట్టడమే బీజేపీ అజెండా అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంవి నారాయణ అన్నారు. మంగళవారం మస్తానయ్య వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ నీరుకట్టు మస్తానయ్య నేటి తరానికి ఆదర్శప్రాయుడని అన్నారు. మస్తానయ్య 26 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కందుకూరు రోడ్డులోని మస్తానయ్య స్థూపం వద్ద పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎలమందరెడ్డి భవన్‌లో పాలపర్తి మస్తాన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన మస్తానయ్య పట్టణంలో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో దేశాన్ని పాలిస్తున్నారని నారాయణ విమర్శించారు. టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే పనిని కొనసాగిస్తున్నారని నారాయణ అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను తగలబెట్టండి పగలగొట్టండి, అని ఉపన్యాసాలు ఇచ్చిన లోకేష్ బాబు స్మార్ట్ మీటర్లను ఎందుకు వ్యతిరేకించడంలేదని నారాయణ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకపోతే వైసీపీకి పట్టిన గతే 2029 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి తప్పదని నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, ఆకుల మోహన్ రావు, ఇర్రీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం, అక్కాయ పాలెం, పాపాయపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శి కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టు డాక్టర్ రమేష్ టి.వెంకటేశ్వరరెడ్డి మినుము, వేరుశనగ పంటలను పరిశీలించారు. మినుము పంటలో తెగుళ్లను గురించారు. తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వేరుశనగలో వచ్చే ఆకుమచ్చ తెగులు, ఇనుము లోపం ఉందన్నారు. రైతులు సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా పంటను ఆరోగ్యంగా ఉంచవచ్చునని తెలిపారు. రజీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఒ కాశీ విశ్వనాథ్, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్, టి. వెంకటేశ్వరరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వేటపాలెంలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

ఇంకొల్లు : మండల పరిధిలోని వంకాయలపాడు ,సుబ్బారెడ్డిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ పి. వేణుగోపాల్ రైతులతో కలిసి శనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ వాతావరణం కారణంగా శనగలో పూత రాలుతున్నట్లు తెలిపారు. దాని నివారణకు ప్లానోఫిక్స్ గాని కంటాప్ ప్లస్‌ను పిచికారీ చేసుకోవాలన్నారు. పొగాకు పంటలో కాండం తొలుచుపురుగు నివారణకు ఎకరాకు ఫ్లూబెండమైడ్ 50 మిల్లీలీటర్లు పిచికారీ చేసు కోవాలన్నారు. రజీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయం సి ఆర్పి వెంకటస్వామి, గ్రామ వ్యవసాయ సహాయకుడు అలెగ్జాండర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



యద్దనపూడిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

కారంచేడు : శనగలో ఎండు తెగులు నివారణ కోసం రైతులు తగు చర్యలు తీసుకోవాలని ఎఒ కె. సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని కేశవరప్పాడు, రంగప్పనాయుడువరపాలెంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ కె. సుధీర్ బాబు మాట్లాడుతూ ఎండు తెగులును తట్టుకొనే నంద్యాల -1 , నంద్యాల ధీర, నంద్యాల- 49 రకం శనగ విత్తనాలను విత్తుకోవాలన్నారు. పంట మార్పిడి ద్వారా ఎండు తెగులును అరికట్టవచ్చని తెలిపారు. వేసవిలో దుక్కులను లోతుగా దున్నాలన్నారు. పొగాకు పంటలో కాండంతొలుచు పురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ ఎకరాకు 50 మిల్లీ లీటర్లు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మిల్లీలీటర్ల వంతున పిచికారీ చేయాలన్నారు. రజీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారఈ కార్యక్రమంలో పర్చూరు డివిజన్ ఏటీఎం వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ అధికారి హారిక, వ్యవసాయ సహాయకులు మాధురి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.


కారంచేడులో మాట్లాడుతున్న ఎఒ సుధీర్‌బాబు

పంగులూరు : విత్తనాల ద్వారా ఆశించే పురుగులు, తెగుళ్ళను నివారించటానికి, మొలకదశలో నేలలో ఉండే కీటకాలు, శిలీంద్రాల నుంచి విత్తనాలను కాపాడటానికి విత్తన శుద్ధి చేయాలని మార్టూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కెవి. శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని తూర్పు తక్కెలపాడు ,తూర్పు కొప్పెరపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన శనగ ,మిరప ,మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ డి .సుబ్బారెడ్డి, రైతు సేవా కేంద్రం అధికారి సునీత,మార్కెటింగ్ శాఖ అధికారులు, నాయకులు రవికుమార్, పచ్చ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

పర్చూరు : మండల పరిధిలోని చింత గుంటపాలెం , పెద్దివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసు కోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు పంట నష్ట పరిహారం, పంటల బీమా లభిస్తుందన్నారు. రైతులు పండిన పంటలను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవచ్చునని తెలిపారు. పూత దశలో ఉన్న శనగ పంట రైతులు తప్పనిసరిగా ఎండు తెగులు మరియు తుప్పు తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొనారు.


యద్దనపూడి: మండల పరిధిలోని జాగర్లమూడి, పడమట పెద్దివారిపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మేరిమ్మ రైతులతో కలిసి మిరపతోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ మిరప పంటలో వచ్చు నల్ల తామర పురుగు నివారణకు వేసవిలో దుక్కులు లోతు దున్నాలని తెలిపారు. భూమిలో కలుపు మొక్కలు లేకుండా చేసుకోవాలన్నారు.అధిక దిగుబడి కోసం విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. రజీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుదర్శన్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.


అద్దంకిలో మాట్లాడుతున్న వ్యవసాయ సహాయ సంచాలకులు ధనరాజ్

అద్దంకి : ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.ధనరాజ్ తెలిపారు.మండల పరిధిలోని బొమ్మనంపాడు, జార్లపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా రసాయనిక ఎరువులు, పురుగుమందుల పిచికారీ చేయడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. రాయితీపై డ్రోన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఎఒ కొర్రపాటి వెంకటకష్ణ మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు ఈనెల 10న ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు వీరశంకర్ పాల్గొన్నారు.



ఇంకొల్లులో పంటలను పరిశీలిస్తున్న అధికారులు


పర్చూరులో పంటలను పరిశీలిస్తున్న అధికారులు


బోరు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

పైపులైన్ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

నిజాంపట్నం గ్రామా పంచాయతీ పరిధిలోని ముంద్రేడు గ్రామంలో మంచినీటి సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య ప్రత్యేక కషి చేస్తున్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి నియోజకవర్గ నేత అనగాని శివప్రసాద్ చొరవతో జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, డబ్ల్యుఎల్‌ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త సహకారంతో ముంద్రేడు గ్రామంలో మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా డబ్ల్యుఎల్‌ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య పైప్‌లైన్ కు బోర్లు వేసే ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. అనంతరం మంచినీటి పైపులైన్ ఏర్పాటుకు సహకారం అందించిన డబ్ల్యుఎల్‌ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను జడ్‌పిటిసి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ నక్కల పోలీరాజు, టిడిపి నాయకులు పచ్చపట్ల గంగరాజు, నర్రా సునీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ మధు ప్రభాకర్

కళాశాలలో వర్డల్ కేన్సర్ డే

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజీలోని ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి, జువాలజీ మరియు ఆక్వా కల్చర్ విభాగాల ఆధ్వర్యంలో వరల్డ్ కేన్సర్ డేని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ వైద్యశాల చీఫ్ సర్జన్ డాక్టర్ జి. మధు ప్రభాకర్ బాబు, డాక్టర్ ఎస్. దినేష్ హాజరయ్యారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగానే హరికష్ణ, అకాడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షతనం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధు ప్రభాకర్ బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కేన్సర్ వ్యాప్తి ఎక్కువగా ఉందన్నారు. దీని బారినపడి అనేక ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. కేన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చునని తెలిపారు. కేన్సర్ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివయ్య, డాక్టర్ సురేష్ బాబు, వి. సాంబమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

9న జడ్పీ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగు తుందని జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.చిరంజీవి తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగే సమావేశంలో జిల్లా మంత్రులు, శాసనసమండలి సభ్యులు, శానసభ్యులు,జడ్పీటిసిలు పాల్గొంటారన్నారు.

ముందస్తు పరీక్షలతో కేన్సర్‌పై విజయం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో స్త్రీ, పురుషులు ఇంటి వద్దనే ముందస్తు పరీక్షలు చేయించుకోవటం ద్వారా కేన్సర్‌పై విజయం సాధించవచ్చని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 7,64,400 గృహాలకు గాను 1,88,854 గహాలను సిబ్బంది ద్వారా సందర్శించామన్నారు. 18,47,773 జనాభాకి గాను 5,32,212 జనాభాను సందర్శించి కేన్సర్ పరీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 3677 మందిని కేన్సర్ అనుమానితులుగా గుర్తించామన్నారు. కార్యక్రంలో ఇంటి వద్దనే 18 సంవత్సరాలు దాటిన స్త్రీ, పురుషులకు ఉచితంగా కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని, రొమ్ము కేన్సర్, నోటి కేన్సర్, గర్భాశయ ముఖ ద్వార కేన్సర్లకు సంబందించిన పరీక్షలను చేస్తామన్నారు. వీటితో పాటు ఎన్‌సిడి 3.0లో భాగంగా సమగ్ర ఆరోగ్య సర్వే నిర్వహించి బిపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలను ఇంటివద్దనే చేస్తారని, ప్రజలు సందేహించకుండా, నిర్లక్షము చేయకుండా కేన్సర్ ముందస్తు పరీక్షలను ఇంటివద్దనే చేయించుకొని వ్యాధిపై విజయం సాధించాలని కలెక్టర్ కోరారు. గహ సందర్శనలు, కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసే సిబ్బందికి ప్రజలు సహకరించివలసినదిదిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, ఎన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ భగీరధి డాక్టర్ పద్మజ, డాక్టర్ అనిల్, డాక్టర్ హకీమ్, డి.శ్రీనివాసులు మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు, జిల్లా ఎపిడమాలజిస్ట్ డి.విక్టర్ బాబు ఆశ కార్యకర్తలు, ఎన్జీవో ప్రతినిధి బివి సాగర్, నల్లూరి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

నేత్రపర్వంగా రథసప్తమి వేడుకలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ, సబ్‌కలెక్టర్, ఎమ్మెల్యే



మహిళల కోలాట ప్రదర్శన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో తిరుమల, తిరుపతి తరహాలో మంగళవారం నాడు నిర్వహించిన రథసప్తమి వేడుకలు నేత్రపర్వంగా సాగాయి. ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో వేకువజాము నుంచి పెద్దఎత్తున జనం ఉత్సవాల్లో పాల్గొన్నారు. సప్త వాహనాల్లో ముందుగా సూర్యప్రభ వాహనంతో ఉత్సవాలు ఆరంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్లు బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సప్త వాహనాలపై పలు రకాల అలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఉత్సవం లోనూ రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించేలా కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. మహిళా కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఎస్పీ ఏఆర్.దామోదర్, సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, డిఎస్‌పి డాక్టర్ యు.నాగరాజు పాల్గొని తిలకించారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న రథ సప్తమి వేడుకలు తిలకించేందుకు విచ్చేసిన జనాలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్న దానాలు, సాయంత్రం అల్పాహారాలు అందించేందుకు దాతలు పోటీ పడ్డారు. యాత్రికులకు దాహార్తి తీర్చేందుకు 'పూసర్' ఆన్‌లైన్ గ్రాసరీస్ కంపెనీ ప్రతినిధి బృందం పానకంతో పాటు వాటర్ ప్యాకెట్లను విరివిగా అందజేసింది. రాత్రి 7:30 గంటల తరువాత వెండి రథోత్సవం జరిగింది. ఈ రోథోత్సవం తిలకించేందుకు జనం విపరీతంగా వచ్చారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి జనం రావడంతో పట్టణం జనసంద్రంగా మారింది. వెండి రథోత్సవం సందర్భంగా రథ సప్తమి కమిటీ అధ్యక్షుడు యక్కలి కాశీవిశ్వ నాథం, వక్కలగడ్డ మల్లికార్జునరావు ఉత్సవాన్ని పర్యవేక్షించారు. రథోత్సవ సమయంలో ఎలాం టి ప్రమాదాలకు తావులేకుండా పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. నాయుడు బజారు, పాత బస్టాండు, రాజాజీ వీధి, రథం బజారుల్లో ఎలాంటి వాహనాల రాకపోకలు సాగించకుండా చర్యలు తీసుకున్నారు. వేడు కల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటలనకు తావు లేకుండా డివిజన్‌లోని పోలీస్ అధికారులు, సిబ్బంది సిఐ పి.సుబ్బారావు పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. ఉత్సవం నిర్వహించే ప్రధాన వీధుల్లో ఎలాంటి అపరిశుభ్రతకు తావులేకుండా మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు పర్యవేక్షణలో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు శ్రమించారు. వేకువ జాము నుంచి రాత్రి వరకు జరిగిన రథ సప్తమి వేడుకలు కన్నులపండగగా సాగాయి.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా

నేడు నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కార్పొరేట్లకే అనుకూలంగా ఉన్న కేంద్ర బడ్జెట్‌పై బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ నాయకుల జెఎసి ప్రకటించింది. మంగళవారం నాడు ఎల్‌బిజి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంత్‌బాబు అద్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులు, రైతు కూలీలకు ఏ మాత్రం ప్రాధాన్యత లేనిదిగా పేర్కొన్నారు. మధ్యతరగతి పేరున ఉన్నత వర్గాలకు, కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చేదిగా రూపొందించడం పట్ల ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రజావ్యతిరేకమైన బడ్జెట్‌ను నిరసిస్తూ జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు బుధవారం నాడు బడ్జెట్ కాపీలు దహనం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉదయం 10.30 గంటలకు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి చర్చి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, పిఓఎల్ రాష్ట్ర కార్యదర్శి పద్మ, కౌలురైతు సంఘ జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, రెడ్ స్టార్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, రజక వత్తిదారుల జిల్లా అధ్యక్షులు టి రాము, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

రక్తదాన శిబిరం నిర్వహణ అభినందనీయం

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం నిర్వహించటం అభినందనీయమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2025లో భాగంగా మంగళవారం ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల ఆధ్వర్యంలో ఒంగోలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం జరిగింది. కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. సొసైటీ ఏఒ కె. సుధాకర్ పర్యవేక్షణలో జరిగిన శిబిరంలో పేస్, రైజ్, క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 61 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శిబిరంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ. కిరణ్ ప్రభాకర్, కె. రామచంద్రరావు, ఎల్. సురేంద్ర ప్రసాద్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు కె. జయప్రకాష్, యు. ధర్మేంద్ర, బి. భాను ప్రకాష్ ఏఒలు డి.సుధాకర్, ఎం.శ్రీనివాసరావు, హోంగార్డులు పాల్గొన్నారు.

ఖబరస్తాన్‌కు కేటాయించిన స్థలాన్ని

ముస్లిములకే ఇవ్వాలి: సిపిఎం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నగరంలో ముస్లిములకు కేటాయించిన ఖబరస్తాన్ స్థలాన్ని వారికే ఇవ్వాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. కార్పొరేషన్ పరిధిలో దశరాజు పల్లి రోడ్డు పోతురాజు కాల్వ వంతెన సమీపంలో సర్వే నెంబర్ 42, 43లో ముస్లిములకు కేటాయించిన రెండు ఎకరాల స్మశాన స్థలాన్ని సిపిఎం నగర్ కమిటీ మంగళ వారం సందర్శించింది. 2021లో వైసిపి ప్రభుత్వం నగరంలోని 40 వేల మంది ముస్లింల సామాజిక(శ్మశానం) అవసరాల కోసం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఈ స్థలాన్ని ప్రస్తుత కౌన్సిల్ సమావేశంలో రద్దు చేసేందుకు ఎజెండాలో చేర్చడంతో సిపిఎం నగర కమిటీ స్పందించింది. ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసులు, కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర నాయకులు ఎస్‌డి. హుస్సేన్, బివి.రావు తదితరులు స్థలాన్ని పరిశీలించారు. కౌన్సిల్ తలపెట్టిన రద్దు ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కౌన్సిల్ తీర్మానాన్ని అమలు చేయాలని, స్మశానం రద్దు చేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం బందం వెంట పఠాన్ కరిముల్లా, హుస్సేన్, కొర్నెపాటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

మరిన్ని సేవా కార్యక్రమాల నిర్వహణ

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డిజెఆర్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు తెలిపారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పిఏజి కళ్యాణ మండపంలో మంగళవారం డిజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెచ్‌సిజి ఎంఎన్‌ఆర్ కేన్సర్ సెంటర్, చైతన్య కార్డియాక్ సెంటర్, స్మార్ట్ విజన్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సతీమణి నాగ సత్యలత, డిజెఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల కుమార్తె అనీషా లక్ష్మి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హెచ్‌సిజి ఎంఎన్‌ఆర్ కేన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ టెస్టులతో పాటు క్యాన్సర్ కారక ఇతర పరీక్షలు నిర్వహించారు. చైతన్య కార్డియాక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బిపి, షుగర్, ఈసిజి, ఎకో వంటి ఇలాంటి పరీక్షలు నిర్వహించి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

మందులు ఉచితంగా అందజేశారు. స్మార్ట్ విజన్ హాస్పటల్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, శుక్ల పరీక్ష పరీక్షలు జరిపారు. ఈ వైద్య శిబిరంలో సీనియర్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్ వి రఘునందన్, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎన్ రమణారెడ్డి, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఏ దీప్తి, చైతన్య కార్డియాక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చైతన్య, డాక్టర్ శివకృష్ణ, వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్పీని సత్కరించిన ఎమ్మెల్యే తాటిపర్తి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మంగళవారం రాత్రి యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌మర్యాద పూర్వకంగా కలిశారు. బొకే అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో డిఎస్పీ యు నాగరాజు, సిఐ సిహెచ్ ప్రభాకరరావు, యర్రగొండ పాలెం ఎస్సై పి చౌడయ్యతో పాటు వైసీపీ నాయకులు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, కోటిరెడ్డి, ముసలారెడ్డి, రాములు నాయక్, పబ్బిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న తాటిపర్తి

రాజ్యాంగంపై అవగాహనకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు ఈ నెల 8న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నట్లు ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నటరాజ కుమార్ తెలిపారు. మంగళవారం ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల డైరెక్టర్ బత్తిన మహేష్ పాల్గొన్నారు.

మానేపల్లి బాధితులకు న్యాయం చేస్తా..

ఎస్పీ ఏఆర్ దామోదర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మానేపల్లి బాధితులకు న్యాయం చేస్తానని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. ఆయన మంగళవారం రాత్రి యర్రగొండపాలెం వచ్చారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు పానుగంటి షాలేమ్‌రాజు, పీటర్ మాదిగల ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండలం మానేపల్లి దళితులు ఎస్పీని కలిశారు. కొండా అశోక్ అనే దళితుడిపై పెత్తందారులు దాడి చేశారని చెప్పారు. తీవ్రంగా గాయపడిన అశోక్‌ను ఎస్పీకి చూపించారు. పెత్తందారులు 15 మంది దాకా అశోక్‌ను విచక్షణారహితంగా కొట్టారన్నారు. కేసు పెడితే ఇప్పటి వరకు విచారణ చేపయలేదని, ముద్దాయిలను అరెస్టు చేయలేదని తెలిపారు. వారిని అరెస్టు చేసి దళితులకు దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెంటనే విచారణ జరిపించి బాధితుడికి న్యాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో డిఎస్పీ యు నాగరాజు, సిఐ సిహెచ్ ప్రభాకరరావు, పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ పాల్గొన్నారు.